


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



భార్య భర్తలను కలిపిన జాతీయ లోక్ అదాలత్.... విజయవాడ నాలుగవ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ అవార్డును అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ జి నరేంద్ర గారు
**-వార్తా ప్రభ, విజయవాడ**

సంపుటి : 23 | సంచిక : 177 ది. 15-09-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ. 1/-

## లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో
# కృష్ణా జిల్లా కు ప్రథమ స్థానం




**మచిలీపట్నం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాజీమార్గమే రాజ మార్గమని భావించి కక్షిదారులు తమ పెండింగ్ కోర్టు కేసులను పరిష్కరించుకోవాలని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక గారు పేర్కొన్నారు. శనివారం ఉదయం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నగరంలోని న్యాయస్థానాల సముదాయ ప్రాంగణం లోని న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కక్షిదారులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన పిదప లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పరిపాలన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ నరేందర్ రాష్ట్రంలో జాతీయ లోక్ అదాలత్ ను వర్చువల్ గా ప్రారంభించారన్నారు. సాధ్యమైనంతవరకు ఎక్కువ కేసులను పరిష్కరించాలని వారు సూచించారన్నారు ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఏలూరు జిల్లాలు ఉన్నాయని మొత్తం 41 బెంచీల పరిధిలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 11 వేల కేసులను గుర్తించామని, అందులో జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో 6 బెంచీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో 2 జిల్లా న్యాయమూర్తుల బెంచ్ లు, ఒకటి సీనియర్ డివిజన్ బెంచి, 3 జూనియర్ డివిజన్ బెంచ్ లు ఏర్పాటు చేశామన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కరించుకోవాలన్నారు. అయితే ఉమ్మడి జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా విజయవాడ లో చాలా ప్రదేశాలు అతలాకుతలమై ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దీంతో జిల్లాలో ఆ ప్రభావం పడి పోలీసులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది వరద బాధితుల సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లా అగ్రస్థానంలో ఉందని అయితే ఈసారి వీలైనంత వరకు ఎక్కువ కేసులు పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు తమకు తెలిసిన వారికి కూడా ఈ విషయం తెలియజేసి ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా తమ వంతు సహకారం అందించాలన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి గౌరవ జస్టిస్ చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూఅధికారులు వాస్తవంగా ఇరు పార్టీలు చట్టానికి లోబడి రాజీ అయ్యారా లేదా గమనించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి గౌరవ కెవి రామకృష్ణయ్య మాట్లాడుతూ లోక్ అదాలత్ వలన కక్షిదారులకు చాలా మంచి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లోక్ అదాలత్ లో కేసు పరిష్కారం అయితే వాటికి అప్పీలు ఉండదన్నారు. కోర్టు సీల్ వేసి అవార్డు ఇస్తామని వివరించారు. సుప్రీంకోర్టుకు పోయినా ఏమీ కాదని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ వలన ఒకేసారి కేసు త్వరితగతిన సులభంగా పరిష్కారం కావడంతోపాటు సమయం, ఖర్చు కూడా తగ్గుతాయన్నారు. ఇరు పార్టీల మధ్య ఒక సుహృద్భావ వాతావరణం నెలకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ న్యాయమూర్తులు ఎస్ చినబాబు, సుజాత, తదితర న్యాయమూ ర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్, కక్షిదారులు, ప్రజలు న్యాయవాదులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## హైకోర్టు జడ్జి "జస్టిస్ నరేందర్" కు ఘన స్వాగతం

### జాతీయ లోక్ అదాలత్ తీరును పరిశీలించిన గౌరవ హైకోర్టు న్యాయమూర్తి

**మచిలీపట్నం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, పరిపాలన న్యాయమూర్తి మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ గౌరవ జస్టిస్ నరేందర్ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని న్యాయస్థానాల సముదాయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ తీరు తెన్నులను పరిశీలించారు. తొలుత గౌరవ జస్టిస్ నరేందర్ శనివారం నగరం లోని న్యాయస్థానాల ప్రాంగణానికి రాగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవ అరుణాసారిక మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధరరావు, హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మొదటి ఏ డి జె న్యాయస్థానంలో ఉడుముల ప్రసాద్ ,భారతీయ యాక్సా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ మధ్య రాజీ కుదిర్చి పాస్ చేసిన ప్రమాద బీమా 21.50 లక్షల రూపాయల అవార్డును గౌరవ హైకోర్టు న్యాయమూర్తి కక్షిదారునికి అందజేశారు. అలాగే 9వ ఏ డి జె న్యాయస్థానంలో 411 ఐపిసి సెక్షన్ కింద దాఖలైన క్రిమినల్ కేసుకు సంబంధించి ఇరు పార్టీలను రాజీ కుదిర్చి ఇకపై సయోధ్యగా మెలగాలని పాస్ చేసిన అవార్డును హైకోర్టు న్యాయమూర్తి వారికి అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తి వెంట రిజిస్ట్రార్ జనరల్ వై లక్ష్మణరావు, సభ్య కార్యదర్శి ఎం భవిత, ఉప కార్యదర్శి హెచ్ అమర రంగేశ్వరరావు, న్యాయమూర్తులు కేవీ రామకృష్ణయ్య, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## కియా పరిశ్రమను ఏపీ తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదే - మంత్రి సవిత



**శ్రీ సత్యసాయి :సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని పెనుకొండ మండలంలోని దుద్దేబండ గ్రామంలో కియా ఇండియా పరిశ్రమ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని గర్భిణులకు అంగన్వాడీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం నిర్వహించారు. ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-19 మధ్య సీఎం చంద్రబాబు కృషితోనే కొరియా నుంచి కియా పరిశ్రమ ఏపీకి వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేక, ఉపాధి లభించక ప్రజలందరూ వలస వెళ్తున్నారని, ఈ ప్రాంతంలో అంతర్జాతీయ కార్ల తయారీ పరిశ్రమ కియా ఇండియాను తీసుకొచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. పరిశ్రమ రావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఉపాధితో పాటు, భూముల ధరలు ఎకరం రూ.10 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెరిగాయన్నారు. పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలో అనేక పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# తొలి తెలుగు ఆది కవయిత్రి మొల్ల

■ తెలుగుజాతి గర్వించే రచయిత్రి మొల్ల ■ మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి ■ నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి ■ తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం ■ అచ్చ తెలుగు పదాలతో రామాయణం రచించిన మొదటి కవయిత్రి మొల్ల ■ ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి ■ చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి ■ రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**విజయవాడ, సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తొలి తెలుగు కవయిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖామాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అభినందనయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవయిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని, అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటికీ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణం ఒక్కటే అని అన్నారు. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహా కవయిత్రి మొల్ల మన తెలుగు రచయిత కావడం మన అదృష్టమన్నారు. మైసూర్ మహరాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ మాట్లాడుతూ ఎన్నో శతాబ్ధాల నుండి కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలకు సన్నిహిత సంభందాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలుగు కవయిత్రి మొల్ల ఒక ధీరవనిత అని కొనియాడారు. నాటి కాలంలో రాజాస్థానాల అండ లేకుండ ఒక కావ్యం రాయలేరని, కాని మొల్ల ఏ రాజాస్థానం అండ లేకుండ అచ్చతెలుగులో రామాయణం రచించి ఆ శ్రీ రాముడికే అంకితమిచ్చారన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలం నుండి రెండు రాష్ట్రాల మధ్య మంచి మైత్రీ కొనసాగుతుందన్నారు. మైసూర్ ఆస్థానంలో ఎందరో తెలుగు వారు వివిధ పదవులు అలంకరించారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తెలుగు సంతతి వాడని ఆయన గురించి తెలియని భారతీయుడు ఉండడన్నారు. తెలుగు రాష్ట్రంలో కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి ఐలాపురం వెంకయ్య విశేష కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీలు దువ్వారపు రామారావు, కె.ఎస్. లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావ్, కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం నిర్వాకులు మంత్రి కొల్లు రవీంద్ర, అతిధులను ఘనంగా సత్కరించారు.

## ఉద్యోగుల శ్రేయస్సుకు కృషి చేసే సంఘం ఏపీజీఈఏ-సూర్యనారాయణ

**కాకినాడ,సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) కృషి చేస్తుందని అందువలన తనతో పాటు తన కుటుంబాన్ని నాటి రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల ఇబ్బందులు గురి చేసిందని ఏపీజీఇఏ రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ప్రయోజనం కన్నా సంఘ ప్రయోజనాలు, ఉద్యోగుల సంక్షేమం కోసం బకాయి పడిన 25 వేల కోట్లను చెల్లించాలంటూ తాను నాటి ప్రభుత్వంపై గవర్నర్ కు ఫిర్యాదు చేశానని సూర్యనారాయణ చెప్పారు. కాకినాడ కలెక్టరేట్లోని విధాన గౌతమి సమావేశ మందిరంలో ఏపీజీఇఏ కాకినాడ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడారు. కాకినాడలో ఇదే సంఘం పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వచ్చే నెలలో సుమారు 56 శాఖలకు చెందిన 500 మంది ఉద్యోగులతో భారీ ఎత్తున సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. బ్లాక్ మెయిల్ సంఘం నుంచి ఉద్యోగులను కాపాడుకోవాలని



లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఏపీ జిఇఏ జిల్లా కార్యదర్శి జ్యోతుల రాంబాబు,జిల్లా అధ్యక్షుడు ఎంజగన్నాథం,ఆర్అండ్ బి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.పాపారావు, వివిధ కార్మిక వర్గాలకు చెందిన నాయకులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### 'తెలుగు నవ గర్జన పార్టీ' ఒక క్రొత్త రాజకీయ పార్టీగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద

### నమోదయ్యే ప్రక్రియలో జారీచేయబడిన నోటీసు

**(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)**

రాజకీయ పార్టీల నమోదు మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2001 నకు లోబడి 'తెలుగు నవ గర్జన పార్టీ' అధ్యక్షులు కాట్రు నాగబాబు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. పార్టీ ప్రధాన కార్యవర్గములో కాట్రు నాగబాబు అధ్యక్షులు గాను,మల్లాది కృష్ణారావు కార్యదర్శి గాను మరియు కోరమాటి మహర్షి కోశాధికారి గాను వ్యవహరించెదరు. సదరు పార్టీ నమోదుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే,అట్టి అభ్యంతరాలను ముఖ్య కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము,మొదటి అంతస్తు,క్రొత్త విభాగాధిపతుల భవనము, ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా,ఎమ్.జి. రోడ్, విజయవాడ-520010,ఆంధ్ర ప్రదేశ్ వారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమీ రానియెడల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు 'తెలుగు నవ గర్జన పార్టీ' ని ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

**కాట్రు నాగబాబు**
**అధ్యక్షులు**
**తెలుగు నవగర్జన పార్టీ**

# బీసీలకు సామాజిక న్యాయం కులగణతో సాధ్యం

■ **బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి**

■ **జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి**

**కూకట్ పల్లి,సెప్టెంబర్14 (వార్తాప్రభ):** సామాజిక అసమానతలను తొలిగించాలంటే కుల గణన చాలా అవసరం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి తెలిపారు. ప్రజలకు మంచి చేయడానికి, సామాజిక న్యాయం కోసం కుల గణన అత్యవసరమని, కుల గణన కోసం ఎంతో మంది ప్రాణాలు వదిలారు. వారి త్యాగాలను వృధా చేయకుండా ఉండడం కోసమే మా పోరాటమని కుమారస్వామి అన్నారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కోసం, కుల గణన చేయాలని అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. అందుకే బీసీ కులగణన కోసం జాతీయోద్యమం చాలా అవసరం అని బలంగా నమ్ముతున్నామన్నారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుల గణన పై సత్యాగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. ఆలిండియా ఓబీసీ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ శివా ముదిరాజ్ మరియు జాతీయ అధ్యక్షుడు కిరణ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, డాక్టర్ జుజ్జువరపు పూర్ణచంద్రావు (రిటైర్డ్ ఐపీఎస్)బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ చిరంజీవి (మాజీ ఐఏఎస్), ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ అనిల్ జైహింద్, కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు, జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ప్రముఖ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండకుమార స్వామి మాట్లాడుతూపోరాటాల పురిటి గడ్డ తెలంగాణ.. ఉద్యమాలకు ఊపిరి పోశాయి ఎన్నో విశ్వవిద్యాలయాలు. అక్కడి నుండే కుల గణన కోసం జాతీయోద్యమం మొదలు కావాలి. విద్యార్థులు తాము ఏమి కోల్పోతున్నామో




గుర్తెరగాలి. అందరూ కలిసి కేంద్ర ప్రభుత్వం గర్వమణచాలని కుమారస్వామి పిలుపునిచ్చారు. దేశంలో చెట్ల లెక్క లు, పుట్టలు, గుట్టలు, జంతువులకు, పశువులకు, లెక్కలు ఉన్నాయి.. బీసీల జనాభాకు మాత్రం లెక్కలు ఉండవా. బీసీలపై ఎందుకంత చిన్న చూపో చెప్పాలని ప్రశ్నించారు. 1931 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీ ల జనాభా 54% గా మండల్ కమిషన్ పేర్కొంది. ఇప్పుడు ఆ శాతం మరింత పెరిగింది. సరికొత్తగా లెక్కలు తీస్తే ఓబీసీ జనాభా 60 శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. అప్పుడే రాబోయే తరాలకు మంచి జరుగుతుందని దుండ్ర కుమారస్వామి అభిప్రాయపడ్డారు. బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేకపోవడం మూలంగా విద్య, ఉద్యోగాల్లో వెనుక బాటుకు గురవుతున్నారు, బీసీల అభివృద్ధి జరగాలంటే కుల గణన ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కుమారస్వామి తెలిపారు. కులం గణన జరిగినప్పుడు మాత్రమే ఆయా కులాల్లో ఉన్న విద్యా, వుద్యోగ, ఆర్థిక, సామాజిక, స్థితి గతులు ఎలా ఉన్నాయో తెలుస్తుందన్నారు దుండ్ర కుమారస్వామి. ఇంకా అత్యంత పేదరికంలో మగ్గుతున్న బీసీలు ఉన్నారు. వారికి ఎలాంటి మంచి చేస్తోందో ప్రభుత్వం ఓసారి ఆలోచించుకోవాలి. వారు బాగు పడడానికి ఎలాంటి ప్రణాళికలు అవసరమో ఆలోచించాలి. కేంద్ర ప్రబుత్వం బీసీల అభివృద్ధి/సంక్షేమం పట్టించుకోవడం లేదు. జనాభా దామాషా ప్రకారం 50% రిజర్వేషన్లు, జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు గురించి అసలు ఆలోచించడం లేదన్నారు. బీసీలు దెబ్బలు తింటారు కదా అని ఎంతైనా తొక్కేద్దామని అనుకోకండి, ఎదురు తిరిగితే ప్రభుత్వాలే కూలిపోతాయి. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఎందుకు లేదు. ఏ కులానికి లేని క్రిమిలేయర్ బీసీల విషయంలో మాత్రమే ఎందుకు. అన్ని రంగాల్లోనూ బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలలో బీసీలకు ఎలాంటి ప్రయోజనాలు జరగలేదు. ఈ విషయంలో కేంద్రానికి కూడా సవాల్ విసురుతున్నాం. మీరు చేసిన మంచి ఏంటో బహిరంగ చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నారా? కేంద్ర ప్రభుత్వం బీసీల వ్యతిరేకి. బీసీలకు వ్యతిరేకంగా ఎన్నో నిర్ణయాలు తీసుకుంది. వెన్నుపోటు కు కేరాఫ్ గా బీజేపీ నిలిచిందని ధ్వజమెత్తారు. అడుగడుగునా బెదుగులు, బీసీలను వంచనకు గురి చేస్తోంది బీజేపీ. బీసీ కుల గణన చేపట్టకుంటే కేంద్రంలోని బీజేపీ సర్కారుతో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

■ గురుబ్రహ్మ పురస్కారాలను అందుకున్న అధ్యాపకులను అభినందించిన డాక్టర్ నాయుడు



**కాకినాడ సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు గురుబ్రహ్మ పురస్కారాలను అందుకున్నారని ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ సూర్య కళామందిర్లో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఏడవ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం రవి, అతిధుల చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు టి.తేజేశ్వరరావుకు,ఎల్.దివాకర్ రావులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను, గురుబ్రహ్మ పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపక అవార్డులను అందుకున్న అధ్యాపకులను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ , విద్యార్థులకు చక్కని దిశా నిర్దేశం చేయాలని కోరారు.అవార్డు గ్రహీతలు చేయూత సంస్థకు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డికి,డైరెక్టర్ డాక్టర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా.నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

# కౌమార దశలో బాలికలు జాగ్రత్తలు పాటించాలి

– జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి

**కాకినాడ :సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** కౌమారదశలో బాలికలు




జాగ్రత్తలు పాటించాలని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి పేర్కొన్నారు.రిలయన్స్ ఇండస్ట్రీ తమ సామాజిక బాధ్యతలో భాగంగా గాడిమొగ భైరవపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థినులకు కిశోరబాలికా ఆరోగ్య అవగాహనా సదస్సు స్థానిక దంటు కళాక్షేత్రంలో జరిగింది.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు విశదీకరించారు.డీఈవో పి.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తోందని,రిలయన్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.సుమారు 200ల మంది విద్యార్థినులకు రిలయన్స్ ఇండస్ట్రీ సమకూర్చిన కిట్లు అందించారు.కార్యక్రమంలో పడాల చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు,కె.స్వాతీ దేవీ, పోలప్రగడ సుబ్రహ్మణ్యం, పి.వెంకటరావు,బిష్ణు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి దేశ రాజకీయాలకు తీరని లోటు

■ సీతారాం ఏచూరికి ఘన నివాళి అర్పించిన శాసనసభ్యులు సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల



కాలధర్మం చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సీతారాం ఏచూరి పార్థివదేహానికి మాజీ కేంద్రమంత్రి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) శనివారం ఢిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సీతారాం ఏచూరితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలను అలవర్చుకున్న ఆయన తుదిశ్వాస విడిచే వరకు ప్రజా పోరాటాల్లోనే బతికారన్నారు. తన జీవితాన్నే కాకుండా చివరకు తన దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితమిచ్చారని ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు అని అన్నారు.

# వరద బాధితులకు విరాళాలు సేకరించిన లుంబిని విద్యార్థులు

88020 రూ.. అపస్మా ద్వారా అందజేస్తున్నాం.
–లుంబిని విద్యాలయ కరస్పాండెంట్ బి. రమేష్

**చేజర్ల సెప్టెంబర్ 14 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల ప్రైవేట్ పాఠశాల అయిన లుంబిని విద్యాలయంలోని విద్యార్థిని విద్యార్థులు మానవతా



దృక్పథంతో పసి వయసులో వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఇటీవల విజయవాడను వరదలు ముంచెత్తడంతో బాధితుల దృశ్యాలు చూసినప్పుడు వారి మనసు చెలించిందని ఏదోలా బాధితులకు చేతనైనంత సహాయం చేయాలనే ఆలోచనతో విజయవాడ వరద బాధితుల సహాయ నిధి కోసం విరాళాలు సేకరించామని తెలిపారు.లుంబిని విద్యార్థిని విద్యార్థులు విరాళాలు సేకరించిన విరాళం మొత్తం 88020 రూపాయలను ఆత్మకూరు ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అపస్మా అధ్యక్షులుకి అందజేస్తున్నామని లుంబిని పాఠశాల యాజమాన్యం మరియు కరస్పాండెంట్ బి రమేష్ తెలిపారు.

# పన్నుల పై ఉన్న శ్రద్ధ... పారిశుధ్యం పై లేదు..!

■ కంకిపాడు గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక ■ మీమీ ఇంటిపన్నులు సకాలంలో చెల్లించండి

■ కంకిపాడు గ్రామ అభివృద్ధికి సహకరించండి..



**కంకిపాడు సెప్టెంబర్ 14: (వార్తా ప్రభ, ప్రతినిధి)**ఇది కంకిపాడు గ్రామ పంచాయతీ అధికారులు మైకులతో గ్రామంలో ప్రచారంతో ఊదరకొటి. ఇంటిపన్నులు సకాలంలో చెల్లించకపోతే ఆలస్య రుసుముతో సహా వసూలు చేసే పనిలో ఉన్న శ్రద్ధ. గ్రామంలో పారిశుధ్యం పనులు చేయటంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు. వివరాల్లోకి వెళితే ప్రజలు నుంచి పన్నులు చెల్లించే విధానంలో ఉన్న దృష్టి గ్రామాన్ని అభివృద్ధి దిశగా, పాశుధ్య పనులు



నడిపించడంలో గ్రామ పంచాయతీ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం బాహాటంగా కనబడుతోంది. కంకిపాడు గ్రామంలో ఏ వీధి చూసుకున్నా మురికి కూపాలంలా మారాయి. ప్రతి వీధిలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీనికితోడు దోమల పరిస్థితి చెప్పనక్కరలేదు. ఇంతా జరుగుతున్నా పంచాయతీ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ముంచుకొస్తున్నాయి అధికారులు సమీక్ష నిర్వహించి మురికి ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం విషమయానికి గురిచేస్తుంది. గత కొద్ది రోజులుగా వర్షాలు కురవడంతో వీధుల్లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైన్లలో నీరు నిలిచి వుండడంతో దోమలు విపరీతంగా పెరిగాయి. దీనికి సంబంధించి పంచాయతీ అధికారులు ఎక్కడ కూడా బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారి చేయడం, వల్లపు ప్రాంతాల్లోకి వరదనీరుని దారి మళ్లించి బురద మురుగునీవానికి చర్యలు తీసుకోకపోవడంతో దోమలకు ఆవాస్య కేంద్రాలుగా మారాయి. మరోపక్క పందులు ,కుక్కలు,గాడిదలు వీధుల్లో స్వైరువిహారం చేస్తున్నాయి ముఖ్యంగా కుక్కలు, పందుల బెడద వీధి వీధిన విస్తరించి నివాసంలో ఉంటున్న వారికి రోడ్లమీద వెళ్లే బాటసారులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు

# గణనాథుని కరుణ, కటాక్షం ప్రజలపై తప్పక ఉంటాయి-కార్పొరేటర్ వి గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో మన నల్లగండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగండ్ల హుడా కాలనీ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐక్యమత్యంతో, సోదర



భావంతో అందరూ ఆనందంగా జీవించాలని అన్నారు. విఘ్నేశ్వరుని కరుణా,కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుందన్నారు.ఆ గణనాథుడు ప్రతి మనిషి అజ్ఞానాన్ని తొలగించి మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరారు.హిందూ బంధువులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. తదనంతరం లడ్డు వేలం పాటలో పాల్గొని మొదటి లడ్డును 32,500 ముప్పై రెండు వేల ఐదు వందలకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీ వాసి ప్రకాశ్ రావు ని,రెండు లడ్డును 73 వేలకు కైవసం చేసుకున్న నల్లగండ్ల హుడా కాలనీవాసి నవీన్ సాయి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, ప్రధాన కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీరాములు, ఆకాశ్ పూరీ,గోవర్ధన్,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న

## లక్ష రూపాయలు విరాళమిచ్చిన ఉగ్రన్న అభిమానులు



**కనిగిరి సెప్టెంబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పామూరు ఉగ్రసేన లక్ష రూపాయలు విరాళంగా శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి విరాళంగా అందజేశారు. కనిగిరి మరియు పరిసర ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలు ఆరోగ్యం క్షీణిస్తే కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారని గ్రహించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి ప్రభుత్వాసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలనే బృహత్ సంకల్పంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి పనులు చేపట్టారు. ఆ క్రమంలో పామూరు పట్టణానికి చెందిన ఉగ్రన్న అభిమానులు తుమ్మ కొండారెడ్డి, షేక్ గౌస్ బాషా, ఇర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, వీరం రెడ్డి మహేంద్ర రెడ్డి, వంకధారి వెంకటేశ్వర్లు, ఆవుల వెంకట నరసింహారావు, కోటపాటి శేషు, మెడ బలిమి వెంకట్రావు, తదితర ఉగ్రన్న అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళంగా డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి కాలనీలో 29లక్షలతో పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ : సెప్టెంబర్ 14 (వార్తాప్రభ)**రాబోవు నాలుగేళ్లలో గుడివాడ ప్రగతి పథంలో పయనిస్తుందని, అన్ని రంగాల్లో గుడివాడను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం గుడివాడ రూరల్ మండలం శ్రీకాళహస్తి కాలనీలో రూ.29 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న నూతన పైప్ లైన్ నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, తజనసేన నాయకులు బురగడ్డ శ్రీకాంత్లతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీ ఏర్పడి 23 ఏళ్లు గడిచిన గత పాలకులు ప్రజలకు త్రాగునీరు ఇవ్వలేకపోయారన్నారు. 15 రోజుల్లో పైప్ లైన్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎండిఓ వెంకటరమణ, గుడివాడ, రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, బిజెపి నాయకులు దావులూరి నరేంద్ర, మున్సిపల్ ఎం.ఇ విజయదుర్గా, డి. ఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి మహోత్సవ సందర్భంగా కూచిపూడి నాట్య ప్రదర్శనలు

– బహుమతులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు బండారు రామచంద్రర్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం,మియాపూర్ డివిజన్ లోని మియాపూర్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కూచిపూడి,సంగీతా%శీ% నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా సంగీతం,నృత్యం చేసిన ప్రతి ఒకరికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు రామచందర్ ముదిరాజ్ బహుమతులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వీరేందర్ గౌడ్ బండారు మహేందర్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్,శీను ముదిరాజ్,రామచందర్ గౌడ్,తిరుపతి,విజయ్ ముదిరాజ్,సాయి గౌడ్,కొండయ్య,శంకర్ గౌడ్,నరేందర్ ముదిరాజ్,మియాపూర్ ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ వాసులు తదితరులు పాల్గొన్నారు

# చిరంజీవి ఖ్యాతి రెడ్డికి ఆశీస్సులు అందించిన రాజకీయ ప్రముఖులు



**విస్సన్నపేట సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని కలగర గ్రామ సర్పంచ్ దేశి రెడ్డి రమా శ్రీనివాసరెడ్డిల ప్రథమ పుత్రిక పుష్పాలంకరణ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ సుధారాణి దంపతులు, సీనియర్ వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి తదితరులు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో దేశి రెడ్డి రాఘవ రెడ్డి దామోదర్ రెడ్డి రేగళ్ల మోహన్ రెడ్డి దంపతులు ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, విస్సన్నపేట ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు విస్సన్నపేట పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, ఎంపీటీసీలు గద్దల మల్లయ్య మేడా తిరుపతిరావు రెడ్డి శేషగిరి టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి అనిల్ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ల విశిష్ట సేవలకు గుర్తింపు జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

■ సన్మాన గ్రహీత ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు



**. విస్సన్నపేట సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి )**భారతదేశంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా అందరం దేశవ్యాప్తంగా ఇంజనీర్స్ డే జరుపుకుంటున్నామని వాహిని కళాశాల లో లైన్స్ క్లబ్ సౌజన్యంతో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు తెలియజేశారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఆయనకు పట్టు శాలవాతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో సముచిత సత్కారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో దేశానికి ఇంజనీర్లు చేసే అమోఘమైన సేవలకు గుర్తుగా నిర్వహించే ఇంజనీర్స్ డే ఎంతో గౌరవమైనదనారు. 19 60 సంవత్సరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య 100 వ జయంతి సందర్భంగా తొలిసారి ఇంజనీర్స్ డే జరుపుకున్నామని ఆయన చెప్పారు. కృషి పట్టుదలతో ప్రతి ఒక్కరూ సమాజం అనే వైకుంఠపాళీ లో తెలివితేటలు అనే నిచ్చన్లతో పరమపద సోపానం నకు ప్రతి ఒక్కరు ఎదగాలని తాను కోరుకుంటున్నాను అన్నారు. వాహిని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్రబాబు కు లైన్స్ క్లబ్ సభ్యులకు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు సిబ్బందికి ఇంజనీర్స్ డే( సెప్టెంబర్ 15) సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేట లోని శ్రీవిద్యాంజలి హైస్కూల్లో శనివారం హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కే బి ఎన్ కళాశాల హిందీ భాష అధ్యాపకులు ఎన్ శ్రీనివాన్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భాష లలో హిందీ ప్రముఖమైన భాష గా అభివర్ణించారు. బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్య సంగ్రామం లో భారతీయులందరిని ఒకే తాటిపై నడిపించగలిగిన భాషగా తెలియజెప్పారు. అనంతరం స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె. జ్యోత్న మరియు టీచర్స్,పేరెంట్స్ కలిసి హిందీ భాషా పండితులు శ్రీమతి జబీనా ని, శ్రీమతి రేష్మా ని మరియు పండిట్ ఎన్ శ్రీనివాస్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బోధనా సిబ్బంది సుధీర్, ప్రసన్న, ఫర్హానా, ముంతాజ్, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గణనాథుని దీవెనలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి-రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు: సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు మండలం మీర్జాపురం గ్రామం మరియు నూజివీడు పట్టణంలో ఆర్, ఆర్, పేట,మొగల్రాజు పురంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన గణేశ్నికి గత 8 రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు లడ్డూ వేలం పాట వేయగా వచ్చిన నగదును విజయవాడ వరద బాధితులకు సహాయార్థం వెచ్చించనట్లు కమిటీ సభ్యులు తెలిపారు మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నా మంత్రి నూజివీడు నియోజకవర్గ ప్రజలు జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. భారీవర్షాలు,వరదల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలతో వినాయక చవితి నవరాత్రుల పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి,సాంబశివరావు,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి నివాళులు




**నందిగామ సెప్టెంబర్ 14 (వార్త ప్రభ ):**-నందిగామ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ(యం) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళులు అర్పించారు.సీతారాం ఏచూరి చిత్రపటానికి చిరుమముల్లా చైతన్య కుమార్ (చిన్ని ) పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కే.గోపాల్, వాకర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిరుమామిళ్ల చైతన్య కుమార్ (చిన్ని ) మన్నెం దాసు మాట్లాడుతూ జెఎన్యూలో అడ్మిషన్ పొందిన తరువాత ఆయనకున్న గొప్ప మేధోశక్తి, పరిణామాల్ని చక్కగా విశ్లేషించగలిగే సామర్థ్యం మొత్తం విద్యార్థుల్ని ఆకర్శించి ఆయనను మూడు సార్లు జెఎన్ యు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. వామపక్ష రాజకీయాల ప్రభావంతో పనిచేస్తున్నందున ఎమర్జెన్సీలో ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత దేశంలోని ప్రజాస్వామ్య శక్తుల్ని, లౌకిక శక్తుల్ని ఐక్యం చేయడం కొరకు ఆయన అహర్నిశలు కృషి చేశారు. ఆ క్రమంలోనే పార్టీలో పొలిట్బ్యూరో సభ్యుడిగా, అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికై ఉద్యమ సారధిగా పనిచేస్తూ ఉన్నారు.పార్లమెంటు సభ్యుడిగా ఆయన చేసిన ఉపన్యాసాలు దేశాభివృద్ధికై అందులో తపన, ప్రజలందరి ఐక్యతకోసం ఆయన కృషి చిరస్థాయిగా ఉంటాయి. 2024 మేలో జరిగిన ఎన్నికల్లో 3రోజులపాటు విజయవాడతో సహా పలు జిల్లాల్లో సభల్లో పాల్గొన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మొన్నెం శ్రీరామ్మూర్తి, చెరుకుమల్లి పిచ్చయ్య, చిరుమామిళ్ల హరి , మహంకాళి రామారావు రాంబాబు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో......

# ఘనంగా గురుపూజోత్సవం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (వార్తాప్రభ) :** గాజులరామారం డివిజన్ పరిధిలోని న్యూ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నైజేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత 40 సంవత్సరాల నుండి బడ్జెట్ పాఠశాలలను నడుపుతున్న సీనియర్ కరెస్పాండెంట్స్, ఉపాధ్యాయులను అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో




భాగంగా మండల విద్యాధికారి హరిశ్చంద్ర, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని సమాజంలో వారికి ఉండే గౌరవ మర్యాదలను వివరించి చెప్పారు. ఈనాటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు అని కొనియాడారు. అంతేకాకుండా దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందని అన్నారు. 40 సంవత్సరాల నుండి ఇదే వృత్తిలో ఉంటూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి చేర్పించినటువంటి ఘనత ఈ ఉపాధ్యాయులదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ చైర్మన్ పి శివయ్య,అధ్యక్షులు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ మండవ శ్రీనివాస్ గౌడ్, నర్సిరెడ్డి సిహెచ్ మల్లేష్, రామేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.



# రాష్ట్ర రాజధానికి వందే భారత్!!

■ దేశ అభివృద్ధి భవిష్యత్తుకు నరేంద్ర మోడీ ■ బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు వందే భారత్ ట్రైన్ మంజూరు కావడం, ఈ నెల 16వ తేదీ సోమవారంన ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమని కొనియాడారు రామగుండం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి. ఈ మేరకు ప్రకటనలో నాగపూర్ - హైదరాబాద్ , హైదరాబాద్ - నాగపూర్ వందే భారత్ ట్రైన్ ప్రారంభం సందర్భంగా నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి భవిష్యత్తుకు ఇది ఒక బాట అని తెలిపారు. కేవలం రెండు గంటల 30 నిమిషాలలోనే రామగుండం నుంచి హైదరాబాదుకు వెళ్లే అవకాశం లభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పే....ద్ద.... పేపర్ అంట... అందుకే రెండు క్వార్టర్లు!!

■ కష్టించే కార్మికులకు కౌన్సిలింగ్ తరువాయి కేటాయింపు ■ కంపెనీ క్వార్టర్లపై జ(ఎ)ర్నలిస్ట్ అడ్వాన్స్ బిజినెస్ ■ లిక్కర్ దావతులతో లాబీయింగ్ ఫుల్ సక్సెస్

**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్ద పేపర్ అంట... అందుకే రెండు క్వార్టర్లు. సింగరేణి సంస్థలో కష్టించి పనిచేసే కార్మికులకు మాత్రం ఆర్జి చేసుకున్న కొన్ని నెలలు, సంవత్సరాల తర్వాత కౌన్సిలింగ్ తరువాయి క్వార్టర్లు కేటాయింపు చేస్తారు. కానీ జర్నలిస్టులకు, కార్మిక సంఘం నాయకులకు, రాజకీయ నాయకులకు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులకు మాత్రం ఒకే ఒక సంతకంతో క్వార్టర్లు కేటాయిస్తారు. సింగరేణి సంస్థకు ఏదో ఒక రీతిన సేవలు అందిస్తున్నారనే కోణంలో ఆ సంస్థ క్వార్టర్లను మంజూరు చేస్తుంటే... తాను మాత్రం పెద్ద పేపరు జర్నలిస్టునని.... పైరవీలతో ఒకటి కాదు ఏకంగా రెండు క్వార్టర్లను పుక్కట్లో దొబ్బినట్లు వినికిడి. తీరా క్వార్టర్లలో ఆ పెద్ద పేపరు జర్నలిస్టు ఉంటాడా అంటే అసలు ఉండడు. లక్షల రూపాయలకు అడ్వాన్సుగా ఇతరులకు కిరాయి ఇస్తాడు. సంస్థకు అద్దె ఎగవేస్తూ పంగనామం పెడతాడు. లిక్కర్ దావతులతో లాబీయింగ్ చేస్తూ ఫుల్ సక్సెస్ అవుతున్నాడు ఆ పెద్ద పేపరు జర్నలిస్టు. మీడియాకు సంబంధించిన ఒక సంఘంలో అతనిపై సింగరేణి సంస్థ చర్యలు తీసుకుని క్వార్టర్లు రద్దు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

■ "డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్" ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ఎస్పీ రోహిత్ రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ,బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ.2,61,62,175/-(రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు,శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్ కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# మైనర్ బాలికపై అత్యాచారం!!!

## గంజాయి మత్తు లో మృగం గా ప్రవర్తన!!!




**మచిలీపట్నం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మైనర్ బాలికను అత్యంత పాసవికంగా బహిరంగ ప్రదేశం తుమ్మచెట్ల పొదలు చాటున అత్యాచారం చేసిన దుండగుడు. సేకరించిన వివరాలు ప్రకారం గోపాల్ నగర్ కు చెందిన పోలిశెట్టి పవన్ కుమార్ ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ జులాయి గా తిరుగుతూ గంజాయి కి బానిస అయ్యాడు. గంజాయి మత్తులో అతను మృగంలా ప్రవర్తిస్తాడట. గుమస్తాల కాలనీ కు చెందిన ఓ మైనర్ బాలిక రుస్తుంబాద పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. పేద కుటుంబంలో జన్మించిన మైనర్ బాలిక తాను పేదరికంను జయించి, ఉన్నతంగా స్థిరపడటానికి చదువు ఒకటే మార్గమని ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి బుద్ధిగా చదువుకుంటుంది.మైనర్ బాలిక తండ్రి ఇటీవల మరణించాడు తల్లి( పుట్టు గుడ్డి) దివ్యాంగురాలు. తల్లి కి వచ్చిన పెన్షన్ పైనే కుటుంబం ఆధారపడింది. మైనర్ బాలిక ఒకవైపు పని చేసుకుంటూనే చదువును కొనసాగిస్తోంది. మైనర్ బాలిక కుటుంబ నేపథ్యం పేదరికం కావటంతో ఇదే అదును చూసుకొని పోలిశెట్టి పవన్ కుమార్ మైనర్ బాలికకు తెలియకుండా ఫాలో అవుతున్నాడు. జులాయి గా గంజాయి మత్తులో తిరిగే ఇతగాడు కొంతకాలంగా మైనర్ బాలిక ఎప్పుడు ఒంటరిగా కనిపిస్తుందోనని వేచి చూస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి మైనర్ బాలిక ఒంటరిగా వస్తోంది. ఈ నేపథ్యంలో మైనర్ బాలికను ఒంటరిగా రావడం గమనించిన పవన్ కుమార్ గంజాయి మత్తులో ద్విచక్ర వాహనం పై ఆ మైనర్ బాలికను లాక్కుని వెళ్ళి హౌసింగ్ బోర్డ్ పొలిమేరలో తుమ్మ చెట్ల పొదల చాటున పాసవికంగా అత్యాచారం చేసి మృగంలా ప్రవర్తించాడు. ఏమి చేయలేని నిర్చల స్థితిలో ఉన్న మైనర్ బాలిక ఏడుస్తూ కుటుంబ సభ్యులను సంప్రదించి జరిగిన ఉదాంతన్నంత వివరించింది. తనకు జరిగిన అన్యాయం ఇంకెవరికి జరగకూడదని భావించి ధైర్యం చేసి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై సుబ్రమణ్యం బాధితురాలుని ఆసుపత్రికి తరలించారు. నిందితుడు పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడును రిమాండ్ కు తరలించారు

# సీతారాం ఏచూరి కి సంతాపం తెలియజేసిన సీఐటీయూ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, చింతలపూడి భవన్ లో అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ మాట్లాడుతూ భారతదేశం ఒక మేధావిని ఒక కమ్యూనిస్టు యోధున్ని కోల్పోయిందని అన్నారు కామ్రేడ్ సీతారాం ఏచూరి చిన్న వయసులోనే ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆనాటి ప్రభుత్వాన్ని విద్యార్థి యువజన సమస్యలపై భారతదేశంలోనే కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు మొక్కవోని ధైర్యంతో ప్రశ్నించి నిలదీసి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన ఒక మహాయోధుడని అన్నారు నేపాల్ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పాట్లు కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి సీతారాం ఏచూరిని నేటితరం ఆ మహానుభావులు స్ఫూర్తితో నేటి పాలకవర్గాలపై పోరాడి ప్రజల తరఫున క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కొమరా రెడ్డి, గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గండమాల భాస్కర్, సిఐటియు నాయకులు ఎస్కే బాబా తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని సేవలో మనాలి!!

■ పూజా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహణ ■ లంబోదరుడి ఆశీస్సులతో రామగుండం ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలి ■ కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ రామగుండం: సెప్టెంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** గణనాథుని సేవలో కాంగ్రెస్ మహిళా నేత మనాలి రాజ్ ఠాకూర్ తరిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామగుండం నియోజకవర్గ పరిధిలోని వివిధ గణనాథుని మండపాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు మనాలి. ఈ సందర్భంగా మీడియాతో మనాలి మాట్లాడుతూ..... రామగుండం ప్రజలు లంభోదరుని ఆశీస్సులతో సుభిక్షంగా వర్ధిల్లాలి అని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసే పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

# ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



**మచిలీపట్నం సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి )** మచిలీపట్నం శనివారం స్థానిక సుకర్లాబాదు నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల నందు గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు అమ్మమ్మలు, తాతయ్యలు, నాయనమ్మలు మనుమలు మనవరాళ్లతో వారి యొక్క అనుభవాలు పంచుకున్నారు. విద్యార్థులు వారి యొక్క గ్రాండ్ పేరెంట్స్ పాదాలు కడిగి పాదాభివందనం చేశారు. అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం గ్రాండ్ పేరెంట్స్ కు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ జీఎం శివారెడ్డి, ఏజీఎం దేవేందర్, డీన్ శ్రీకాంత్ ,ఉపాధ్యాయులు హేమ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజేత స్కూల్ లో "హిందీ దినోత్సవం".



**పాదలకూరు సెప్టెంబర్ 14 (వార్తాప్రభ)** పట్టణంలోని శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ''హిందీ దినోత్సవం వేడుకలు'' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ మన భారతదేశంలో ఎన్నో సంస్కృతులు ఆచారాలు విభిన్న సంప్రదాయాలు కలిగిన దేశం భారతదేశంలో ఎన్నో భాష యాసలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప సంస్కృతి మనది.కానీ దేశ వ్యాప్తంగా ఒక భాష ఉండడం ఎంతో అవసరం.కాబట్టి హిందీని జాతీయబాష గా పరిగినించారు. ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 14 తేదీన హిందిభాషా దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్ధిని విధ్యార్థులకు తెలియజేశారు.హిందీ ఉపాధ్యాయినులు అయినటు వంటి ఎ.ఇందిర ఎస్.కె.రేష్మకు కరస్పాండెంట్ కామాక్షి ఘనంగా సన్మానించి బహుమతిగా స్పైడర్ ప్లాంట్ అందజేశారు.తరువాత విద్యార్థులు స్పీచ్ డ్యాన్స్ లతో అందరినీ అలరించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి స్పీచ్ లు అందించారు.

# బుద్ధ వెంకన్న పై పోతిన మహేష్ ఆరోపణలు సరికాదు

## తెలుగుదేశం కార్పొరేటర్ ఉమ్మడి చంటి హెచ్చరిక



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గ గుడి పార్కింగ్ వ్యవహారంలోనూ, షాపుల లీజుల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న నాలుగు కోట్ల రూపాయల మేర లబ్ది పొందారని వైసీపీ నాయకులు పోతిన మహేష్ ఆరోపణలు చేయడం సరికాదని తెలుగుదేశం కార్పొరేటర్ ఉమ్మడి చంటి తీవ్రంగా ఖండించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ధ వెంకన్న పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహేష్ ను హెచ్చరించారు. గతంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావును అవినీతిపరుడని విమర్శించిన పోతిన మహేష్ నేడు వెల్లంపల్లి వెంటే తిరుగుతున్నాడని విమర్శించారు. నాటి మాజీ మంత్రి వెల్లంపల్లి అక్రమంగా దుర్గ గుడిలో 60 మందిని తీయించి వారి పొట్ట కొట్టారని అన్నారు. తెలుగుదేశం నాయకులు కొట్టేటి హనుమంతరావు, కామా దేవరాజు మాట్లాడుతూ ప్రజల మనిషి అయిన బుద్ధ వెంకన్న పై అనవసరంగా నోరు పారేసుకుంటే సహించేది లేదని పోతిన మహేష్ ను హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు దుర్గగుడి షాపుల లీజు దారులు మాట్లాడుతూ తమకు గత వైసిపి ప్రభుత్వం ఘోరమైన అన్యాయం చేసిందని విమర్శించారు. 54 వేల రూపాయలు ఉండే షాపుల అద్దెలను ఒక్కసారిగా లక్ష ఆరువేల రూపాయలు వరకు పెంచేశారని ధ్వజమెత్తారు. తమకు బుద్ధ వెంకన్న దేవుడు లాంటి వాడని, తమ సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సమావేశంలో పలువురు తెలుగుదేశం నాయకులు, షాపుల లీజు దారులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**కూకట్ పల్లి, సెప్టెంబర్14(వార్తాప్రభ)**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోకుల్ ప్లాట్, వెంకటరమణ కాలనీ లోని అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ సాంబయ్య,ప్రధాన కార్యదర్శి ఓవి రెడ్డి,ప్రకాశ్ రెడ్డి,ప్రభాకర్,సుబ్బారావు, వెంకట్రావు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరుడికి పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు దంపతులు.



**కూకట్ పల్లి,సెప్టెంబర్14 (వార్తాప్రభ):**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి హారతి కార్యక్రమం నిర్వహించారు రోజా దేవి దంపతులకు అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి శాలలతో సన్మానించారు.పూజా కార్యక్రమంలో సుమారు వందమంది మహిళ మూర్తులచే కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రామకృష్ణాచార్యులు రాఘవాచార్యులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రావు, జి.రాఘవేందర్, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, చెంగల్ రెడ్డి,వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీధర్,జలంధర్ రెడ్డి,సుధాకర్ నరేందర్ రెడ్డి,వేణుగోపాల్ నాగేశ్వరరావు,కిషోర్,కృష్ణమూర్తి, భార్గవ్,నందు,రిత్విక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆలరించిన శ్రీ సాయి చరణ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ సాయి చరణ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.గణేష్ కౌత్వం, జతిస్వరం,బృందావన నిలయం,దశావతార శబ్దం, మండూక శబ్దం,రుక్మిణి ప్రవేశ దరువు,అష్టపది,రామాయణ శబ్దం,దుర్గ తరంగం,హిందోళ తిల్లాన మొదలైన అంశాలను సాయి చరణ్,చక్రవర్తి, కుమారి ఐశ్వర్య,కుమారి చందన,కుమారి తేజస్వి ప్రఖ్యా, కుమారి స్నేహ, కుమారి సౌందర్య లు చక్కని అభినయం,తాళ లయ సమ్మేళనం తో ప్రదర్శన ఇచ్చారు.ఆద్యంతం సందర్శకులను అలరించారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ చొరవతో కామధేను పశువుల దాణా పంపిణీ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 14(వార్తాప్రభ)**గన్నవరం గౌరవ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకటరావు బాపులపాడు మండలం లోని ముంపు గ్రామలను పరిశీలించి న సమయం లో ఒగిరాల రైతులు పశువులకు మేత కి ఇబ్బంది పడుతున్నాయి అన్ని తెలియిజేయగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి కామదేను వారితో మాట్లాడగా వారు కూడా స్పందించి దాణా కట్టలు అందజేశారు. అందుకోసం చొరవ తీసుకున్న ఎమ్మెల్యే వెంకటరావు కి కామధేను యాజమాన్యం వారికి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కామధేను మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్ట సురేష్,మొవ్వ వేణుగోపాల్, కలపాల సూర్యనారాయణ (పింకు),ఓగిరాల పార్టీ నాయకులు చలమారావు, మెడికొండ సాంబాబు, తదితరులు పాలుగొన్నారు.

**NOTICE**
**IN THE HON'BLE COURT OF THE II ADDL SENIOR CIVIL JUDGE: VIJAYAWADA**
**I.P.NO. 71/2023**
Between :
Bethapudi Santhi .... Petitioner
AND
Gunda Yuvrani and others .... Respondents
To
R3 Chilla Janaki ( Janaki) R/o Patamata Centre, Vijayawada, 7989554055
The above named petitioner filed the above petition against you and others for declaring her as Insolvent and the said petition was posted to 19.09.2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.
(By Order of the Court)
Ch.Ajay Kumar,
Advocate
Jadagamvari Street,
Suryaraopet,
Vijayawada-2.
Vijayawada,
13-09-2024

## దేవుని సేవతో పాటు ప్రజల సేవా చేయడం అభినందనీయం

### మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి

**-గుడివాడ :సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ (ప్రతినిధి)** దేవుని సేవ చేస్తు విపత్కర సమయంలో స్పందించి ప్రజలకు సేవా చేసేందుకు వేశపోగు విజయబాబు ముందుకు రావడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక గుడ్మెన్ పేటలోని లావ్ అండ్ కంపాషన్, వేశపోగు జాకబ్ మోమెరియల్ చర్చి అధ్వర్యంలో నందివాడ మండలంలోని రామపురంలో బుడమేరు వల్ల మునిగిపోయిన గ్రామల ప్రజలకు నిత్యవసర, దుస్తులు, ఆహార ప్యాకేట్ల వాహనానికి యలవర్తి జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశాలతో, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు రూ. 2లక్షరూపాయిల విలువగల దస్తులు, ఆహార పాక్కేటు, నిత్యవసరవస్తువులు అందించడం గొప్ప విషయమన్నారు. వేశపోగు విజయబాబు చేస్తున్న సేవా కార్యక్రమంలో నేను అనేక పర్యాయములు పాల్గొనడం జరిగిందన్నారు.

## క్యాపిటల్ విద్యా సంస్థల చైర్మన్ కు ఓయూ డాక్టరేట్ ప్రదానం...



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ కు చెందిన క్యాపిటల్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు ఛైర్మన్ దాయక సత్యనారాయణ కు. ప్రతిస్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈయన యూజీసీ జె. ఆర్ఎఫ్ లో అర్హత సాధించడం ద్వారా ఉస్మానియా యూ నివర్శిటీలో పీహెచ్ డీ అడ్మిషన్ పొందారు, ఓయూ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ పర్య వేక్షణలో "చిన్న, మధ్యతరహ పరిశ్రమలకు ఆర్ధిక తోడ్పాటు అందించటంలో తెలంగాణ రాష్ట్ర ఆర్ధిక సంస్థ యొక్క పనితీరు "అనే అంశంపై సత్యనారాయణ సమర్పించిన పరిశోధ నాత్మక గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. ఈ పీహెచ్ డీ కి ముందు ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ నుండి ఎం.కాం, ఎల్ ఎల్ బీ, ఎల్ ఎల్ ఎమ్, ఎంబిఏ, ఎం.ఫిల్ పూర్తి చేశారు.ఈయన తల్లిదండ్రులు జయలక్ష్మి, కృష్ణయ్య చేనేత, మధ్య తరగతికి చెందిన వ్యవసాయ కుటుంబీకులు. స్వస్థలం నారాయణ పురం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం తెలగవరం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మ జిల్లాలో నివాసం ఉంటున్నారు. మొదటి నుండి తరగతిలో ప్రథమ స్థానంలో వుండే దాయక సత్య నారాయణ.1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు నారాయణ పురం గ్రామంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బి. గంగారంలో చదివారు. ఇంటర్, డిగ్రీ సత్తుపల్లి పట్టణంలో పూర్తి చేసారు, ఇంటర్లో మండల టాపర్ గా నిలిచారు. బీ.కాం. లో జె.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బంగారు పతకం అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ కామర్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, డీన్ డి. చెన్నప్ప, చైర్ పర్సన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్, ప్రొఫెసర్ నవీన్ రెడ్డి, ప్రొఫెసర్ జె.రవి తదితరులు సత్యనారాయణను అభినందించారు.క్యాపిటల్ విద్యా సంస్థలకు చెందిన పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, మిత్రులు, కుటుంబ సభ్యులు సత్య నారాయణ కు పీహెచ్ డీ పట్టా సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాయక సత్యనారాయణ మాట్లాడుతూ తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువులు, సహ విద్యార్థులు, మిత్రులు, తోటి ఉద్యోగులు, అధ్యాపకులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ పీహెచ్ డీ పూర్తి చేయడంలో భార్య క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ హేమలత ప్రోత్సాహం గొప్పదని కొనియాడారు. డాక్టరేట్ సాధిస్తే నేర్చుకున్న జ్ఞానాన్ని మరింత మంది విద్యార్థులకు పంచొచ్చు. సమాజంలో మరెంతో మందికి ప్రేరణ కూడా కల్పిస్తుం ది. అనే ఈయన మాటలు విద్యార్థినీ విద్యార్థులందకీ ఎంతో స్పూర్తి 'దాయకం.

## ఏకత్వ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**వీరులపాడు,సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ)** హిందీ అనేది చరిత్ర, సంస్కృతిలో గొప్ప భాష అని, చాలా మంది ప్రజలు దీనిని మాట్లాడుతుండగా అది మన దైనందిన జీవితంలో నెమ్మదిగా, తక్కువగా ఉపయోగించబడుతోందని అందుకే మేము హిందీ దివస్‌ని జరుపుకుంటామని ప్రధానోపాధ్యాయులు అడపా సూర్యవతి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాలలో శనివారం ఉదయం ఎంతో ఘనంగా హిందీ దివస్ వేడుకలను జరుపుకున్నట్లు సూర్యవతి తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాలలో కవితల పోటీలు, బహిరంగ ప్రసంగ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ మనోజ్ అమరినేని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే మూడవ భాషగా, హిందీని దాదాపు 40 దేశాలలో 602 మిలియన్ల మంది వ్యక్తులు వారి మాతృభాషగా, లేదా రెండవ భాషగా ఉపయోగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్య, ఉంది అధ్యాపకులు లావణ్య, ఉపాధ్యాయులు రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను సెంటర్ పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డు ప్రమాదం





**కృత్తివెన్ను సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ)** కృత్తి వెన్ను : 216 జాతీయ రహదారిలో కృత్తివెన్ను సెంటర్లోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ నుంచి భీమవరం వైపు పయనించే కారు అమితమైన వేగంతో లక్ష్మీపురం నుంచి బంటుమిల్లి వైపు పోవు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో ద్విచక్రంపై ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యి , అచేతన స్థితిలోకి వెళ్లడం జరిగింది. విషయం తెలుసు కున్న కృత్తివెన్ను పోలీసు సిబ్బంది వారు తక్షణమే స్పందించి వారిని హుటాహుటిన 108 లో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు అయితే వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని కేసును దర్యాప్తు చేస్తున్న కృత్తివెన్ను యస్. ఐ పైడిబాబు ఒక ప్రకటన లో తెలిపారు. క్షతగాత్రులలో ఒకరు లక్ష్మీపురం పల్లెపాలెం గ్రామ వాసి అనీ, మరొకరు నాగేంద్ర పురం గ్రామ వాసి అనీ... యస్ ఐ తెలిపారు. ప్రస్తుత వీరి ఆరోగ్య పరిస్థితి కి సంభందించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని సమాచారం.

## కవులూరు లో దాహం కేకలు....!

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, ■ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు
- చేతులెత్తేసిన పంచాయితీ పాలకులు

**జి.కొండూరు: సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ (ప్రతినిధి)**మండలంలోని కవులూరు గ్రామ ప్రజలు దాహం కేకలు పెడుతున్నారు.భారీ వర్షాల కారణంగా గ్రామాన్ని వరదలు ముంచెత్తడంతో రోడ్లు,మంచి నీటి పైపులైన్లు దెబ్బతిన్న విషయం తెలిసిందే.దీంతో గ్రామానికి కృష్ణా జలాల సరఫరా నిలిచి పోయింది.గ్రామ ప్రజలు మంచినీరు లేక అల్లాడిపోతు న్నారు.కనీసం వాటర్ ట్యాంకులతోనైనా మంచినీరు సరఫరా చేయాలని గ్రామస్తు లు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా రు.గ్రామంలో కనీసం వాటర్ ప్లాంట్ కూడా లేదని త్రాగునీటి సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.వారం రోజులుగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యం లో ట్యాంకర్ల ద్వారా గ్రామంలో మంచి నీరు సరఫరా చేస్తున్నారు.ఏమైందో తెలియదుకాని గ్రామపంచాయతీ పాలకులు కూడా చేతులెత్తేసారని, శనివారం నుంచి మంచినీటి సరఫరా నిలిపివేశారని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు.కనీసం ప్రజాప్రతి నిధులు గానీ,ఆర్ డబ్ల్యు ఎస్ అధికారు లు కాని పట్టించుకోవడంలేదని ఆరోపి స్తున్నారు.గ్రామానికి వచ్చే కృష్ణా జలాల పైప్ లైన్ల కు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మరోవైపు మంచినీటి సరఫరా విషయం లోనూ స్థానిక నాయకులు రాజకీయం చేస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నా రు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ వివరణ :** ఈ విషయంపై "వార్తా ప్రభ" ఆర్ డబ్ల్యు ఎస్.ఏ.ఈ. నవీన్ కుమార్ ని వివరణ కోరగా శాంతినగర్, కవులూరు మధ్యలో బుడమేరు కరకట్ట కు గండ్లు పడటంతో కృష్ణా జలాలు సరఫరా అయ్యే పైపులైన్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు.పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు.సాధ్యమైనంత త్వరగా పైప్ లైన్ కు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి గ్రామానికి మంచినీరు సరఫరా అయ్యేలా చూస్తామని తెలిపారు.ఈలోగా గ్రామపంచాయతీ వారిని ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాల్సిందిగా కోరామన్నారు.

## 8వ రోజు శ్రీ లక్ష్మీ గణపతిగా స్వామి వారిగా దర్శనం



**-గుడివాడ :సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ (ప్రతినిధి)** స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం గణపతి నవరాత్రి మహెూత్సవాల భాగంగా 8వ రోజు శ్రీ లక్ష్మీ గణపతి అలంకారంలో భక్తులకు దర్శించినమిచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో ప్రసాద్, దేవస్థాన ధర్మకర్తల ఉత్యవ కమిటి చైర్మన్ సాయిన రాజేష్, సభ్యులు శలంకాయల లీలాకుమార్, లోయ వాసు, విక్రుతి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికిపాటి సుశీల, వీరమాచినేని శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ స్వంత నిధులతో బోర్ డ్రిల్ల్, మోటార్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (వార్తాప్రభ) :** సాయిబాబా నగర్ పాండు బస్తీలో నీటి కొరత అలాగే పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు నీటి



కొరత ఏర్పడుతుందని స్థానిక నాయకుల వినతి మేరకు నీటి సౌకర్యార్థం వెంటనే కార్పొరేటర్ తన స్వంత నిధులతో బోర్ డ్రిల్ వేయించి బోర్ మోటార్ ను అందించి శనివారం స్థానికులతో కలిసి బోర్ మోటర్ ను మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ స్థానికులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటానని అన్నారు. అనంతరం స్థానికులు గుడి కమిటీ సభ్యులు కలిసి సురేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,బస్తీ వాసులు పాండు గౌడ్, కృష్ణ, తిరుపతి,ప్రభాకర్,లక్ష్మి, శంకర్, కిషన్ చారి, సుధాకర్,శ్రీశైలం, చాంద్ బీ, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సైగా శుభ శేఖర్ బాధ్యతలు



**ఆగిరిపల్లి, సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ)** స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా కె. శుభ శేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేంద్రబాబు ను (వి ఆర్) కు బదిలీ అయ్యారు. పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న శుభ శేఖర్ సాధారణ బదిలీలో భాగంగా జిల్లా ఎస్పీ ఆగిరిపల్లి స్టేషన్ కు బదిలీ చేశారు. శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టిన అనంతరం,ఎస్సై ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకునేందుకు వెళ్లారు.

## మేముసైతం అంటూ ఓ కుటుంభం వరద బాధితులకు చేయూత



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ ఏరియా లో శనివారం ఓ కుటుంభం వరద బాధితులకు చేయూత ఇచ్చింది.చిట్టినగర్ పోస్టాఫీసు ప్రాంతం, కుండల కొట్టు ప్రాంతం, మారెమ్మ గుడి ప్రాంతంలో ఉన్న వరద బాధితులకు దుప్పట్లు, తువ్వాలు 300 సెట్లు కోన హేమసుందరరావు, అంజిలి మణి కుమారి, కుటుంబం దేవిశ్రీ , శ్యామల, మహతి అద్వర్యంలో కిట్లు పంపిణి చేశారు. కాగా వరద బాధితులకు అండగా నిలిచిన ఆ కుటుంభ సబ్యులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి - కుమార్ యాదవ్

**కూకట్ పల్లి,సెప్టెంబర్14(వార్తాప్రభ)**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా



శనివారం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో 8వ రోజు నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలు యాదవ్,కాసిం యాదవ్,మల్లేష్, వల్లగణ రావు, వెంకట్ యాదవ్,రాజు యాదవ్, మండప నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కల వరద ముంపు ప్రాంతాల్లో నిత్యావసరాల కిట్లు పంపిణీ

**కంచికచర్ల సెప్టెంబర్ 14 వార్త ప్రభ ప్రతినిధి**కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో గొట్టుముక్కల గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్టి కాలనీ, తండా బజారు, పలు ఇండ్లు వరద ముంపునకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో కంచికచర్ల తాహసిల్దార్ జాహ్నవి స్వయంగా పర్యవేక్షించి ముంపుకు గురైన ఇళ్లను సర్వే చేయించారు. వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఉ



చితంగా నిత్యవసర సరుకుల కిట్లను మంజూరు అయ్యాయి. శనివారం కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, గ్రామ సర్పంచ్ తుల్లిమల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, పంచాయతీ కార్యదర్శి కే. వనిత, పంచాయతీ వార్డు నెంబర్లు, మాజీ సర్పంచ్ గుదే రంగారావు, తాటుకూరు రాఘవ, గోగినేని శ్రీనివాస్, గుదే వెంకటేశ్వరరావు, గోగినేని రామారావు, యరమాస బుచ్చిబాబు, బండి వెంకట్రావు, వీఆర్వో రమేష్, రేషన్ డీలర్ తదితరులు బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.

## ప్రొహిబిషన్ ఎక్సైంజ్ శాఖను మళ్ళీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



**గుడివాడ :సెప్టెంబర్ 14 (వార్తా ప్రభ (ప్రతినిధి)** స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను రద్దుచేసి, మళ్ళీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్లో విలీనం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్ స్టేషన్లోని సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రామోహ్మనరావు, ఎస్.ఐలు మధుబాబు, కరుణప్రియా, సిబ్బంది, పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188